క్లుప్తంగా

కడవకుదురు ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం



శ్రీలక్ష్మికి ధ్రువపత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి అజయ్‌బాబు

చినగంజాం: కడవకుదురు గ్రామ ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఉప సర్పంచ్‌గా కేసన శ్రీలక్ష్మి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎంఈఓ బీ అజయ్‌బాబు వ్యవహరించారు. ఎన్నిక పూర్తయిన అనంతరం శ్రీలక్ష్మిని ఉప సర్పంచ్‌గా ప్రకటిస్తూ ఆమెకు ఎన్నికల అధికారి ధ్రువపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జీ శివకుమారి, ఎంపీటీసీ సభ్యుడు ఆమంచి వెంకట సుబ్బారావు, కార్యదర్శి సూర్యనారాయణ, రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

డిసెంబరులో ఆడుదాం ఆంధ్రా



అవగాహన కల్పిస్తున్న పీడీ

అద్దంకి: అవగాహనతో ఆడుదాం ఆంధ్రాకు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ లెక్కనబోయిన ఎస్తేరమ్మ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డిసెంబరులో సచివాలయాల వారీగా ఆటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే అడ్మిన్ కార్యదర్శులకు, వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అడ్మిన్, కార్యదర్శులకు ఆటల పోటీలు, కోర్టుల నిర్వహణపై పీడీలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్‌లు దేశు పద్మేశ్, కే అనంత లక్ష్మి, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

పటిష్టంగా ప్రీస్కూల్ నిర్వహణ



పిల్లల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ ఝాన్సీ

కారంచేడు: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ నిర్వహణ పటిష్టంగా ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలని ఐసీడీఎస్ ఇంకొల్లు ప్రాజెక్టు సీడీపీవో తిరుమలశెట్టి ఝాన్సీ అన్నారు. గురువారం ఆమె మండలంలోని కుంకలమర్రు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కొన్ని సెంటర్లలో హాజరుకు తగిన విధంగా విద్యార్థులు ఉండటం లేదనే ఫిర్యాదులు ఉన్నాయని, వాటిని జాగ్రత్తగా పరిశీలించుకోవాలన్నారు. కార్యక్రమంలో సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

దిశా యాప్‌తో మహిళలకు రక్షణ



దిశా యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై

బల్లికురవ: ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకుకు ప్రవేశపెట్టిన దిశా యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బల్లికురవ ఎస్సై వీ. వేమన కోరారు. గురువారం సాయంత్రం మల్లాయపాలెం, వేమవరం గ్రామాల్లో మహిళలకు అవగాహనతో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఆపద సమయాల్లో ఈయాప్ ఉపయోగపడిన సందర్భాలను ఆయన ప్రజలకు వివరించారు. ముఖ్యంగా విద్యార్థినులకు, మహిళలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

18న పర్చూరులో ఉచిత టైలరింగ్ శిక్షణ

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్, తానా ఫౌండేషన్ (యూఎస్ఏ) సహకారంతో ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి తెలిపారు. స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనంలో ఈనెల 18వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటలకు మండల తహసీల్దార్ కే సంధ్యశ్రీచే కేంద్రం ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. శిక్షణా కాలం 90 రోజులు ఉంటుందని, శిక్షకురాలిగా దగ్గుబాటి రాజ్యలక్ష్మి వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు. శిక్షణలో చేరాలనుకున్న వారు 76758 18631 ఫోన్‌ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ముందు వచ్చిన వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, శిక్షణ కాలంలో మెటీరియల్‌ను సంస్థ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



మేదరమెట్లలో జాబితా బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



అనంతవరంలో బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



స్వర్ణలో అభివృద్ధి చార్ట్ విడదల చేస్తున్న అధికారులు



పెదగంజాంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నాయకులు

● ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

మేదరమెట్ల: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎలాంటి సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల సచివాలయం-1 పరిధిలో గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.22.8 కోట్ల మేర ప్రజలు లబ్ధి పొందారు. కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, ఏఎంసీ చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ అనందరావు, మండల అధ్యక్షుడు రావి శ్రీధర్, వైస్ ఎంపీపీ జీ.నరేష్‌కుమార్, ఈవో శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు అండగా ఉందాం..

స్వర్ణ (కారంచేడు)/యద్దనపూడి: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలతో మేలు చేసిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉందామని వైఎస్సార్ సీపీ యద్దనపూడి మండల కన్వీనర్ షేక్ శ్రీనివాస్ బాబు అన్నారు. గురువారం మండలంలోని అనంతవరం గ్రామ సచివాలయ ఆవరణలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు జరగాలన్నా, రాష్ట్రాభివృద్ధి సాధించాలన్నా ఆంధ్రప్రదేశ్‌కు జగనే సీఎం కావాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో నవరత్నాల లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణకుమారి, మండల స్పెషల్ ఆఫీసర్ మోహన్‌రావు, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, పీఆర్ఏఈ సురేష్, సర్పంచ్ షేక్ మస్తాన్‌బీ, నాయకులు తేళ్ల చుక్కయ్య, అంబటి శ్రీనివాసరావు, రవిబాబు, కొత్తపల్లి ముసలయ్య, రావి అప్పారావు, కొరిటాల సుబ్బారావు, వెంకటేశ్వర్లు, పెదవల్లి మదనయ్య, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

☛ ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్పించడమే బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని స్వర్ణ-2 గ్రామ సచివాలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ మోటాని మధుసూదనరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఆర్ రమేష్‌బాబు, ఏపీవో ప్రదీప్, ఏపీఎం మధుసూదనరావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బల్లికురవ: సంక్షేమ పథకాలు, అర్హులందరికి అందటంతోపాటు అభివృద్ధి జరగాలంటే జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. ఎస్ఎల్ గుడిపాడు గ్రామంలో గురువారం పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు సంక్షేమ పథకాలు డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ బడుగు శ్రీలక్ష్మీ ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు టి నరేష్, సర్పంచ్ పీ. అంజలి, ఈవోఆర్డీ సుమతి, అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. గురువారం మున్సిపాలిటిలోని క్లస్టర్-2 పరిధిలో 19వ వార్డులో కౌన్సిలర్ మించాల సాంబశివరావు అధ్యక్షతన గంజిపాలెం సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే..' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు-1 కోంద్రు బాబ్జి, పట్టణ అధ్యక్షుడు-2 గుంటూరు మాధవరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్-2 శిఖాకొల్లి రామసుబ్బులు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జిలు కోలా శివ, దాసరి రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లెల లలిత, పి.సుబ్బయ్య, గుంటూరు ప్రభాకరరావు, కె.యానాదిరావు, పొత్తూరి సుబ్బయ్య, గోలి జగదీష్, మాజీ కౌన్సిలర్ కె.అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలానే చీరాల రూరల్ మండలం గవినివారిపాలెం-1 సచివాలయం పరిధిలో జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఏపీఎం సుబ్బారావు, చీరాల రూరల్ మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్ బోయిన కేశవులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, బుర్ల మురళి, గవిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో బాగంగా గురువారం మండలంలోని కొణికి గ్రామంలో మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఇప్పటికే గ్రామ వార్డు సచివాలయ పరిధిలో ప్రభుత్వం అందించిన లబ్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ కట్టా మరియమ్మ, సర్పంచ్ గుది కుమారి, మాజీ స్పంచ్ బండి సాంబయ్య, కట్టా నెల్సన్,గుది ఆదిత్య, సచివాలయ కన్వీనర్ పోలిశెట్టి రామారావు, నలతోటి సునీల్, పంచాయతీ కార్యదర్శి సంపత్ పాల్గొన్నారు.

☛ పెదగంజాం సచివాలయ పరిధిలో మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భారతి, నాయకులు కేవీ సుబ్బారావు చౌదరి, పాదర్తి ప్రకాష్, వీ విజయరావ ు్రప్రసాద్, కేవీ రెడ్డి, కే గోవింద్, మారెళ్ల రామకృష్ణ, అక్కల చంద్రారెడ్డి తదితర నాయకులతో పాటు వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్టూరు: మండలంలోని నాగరాజుపల్లి గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వీధుల వెంట తిరుగుతూ ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా వైఎస్ జగన్ అవసరాన్ని గురించి ప్రజలకు కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. రూ 4.69 కోట్ల సంక్షేమ పథకాల వివరాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాక్టర్ నరేంద్ర బాబు, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి, జీ రవిచంద్, అట్లూరి సుకుందరావు, భూక్యా గోవిందనాయక్, హనుమయ్య, సదానంద, చిన్న వెంకటేశ్వర్లు, మైలా చిననాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



కొణికిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



గవినివారిపాలెంలో మాట్లాడుతున్న అంకాలరెడ్డి



గుడిపాడులో మాట్లాడుతున్న జిల్లా రైతు అధ్యక్షుడు పేరయ్య



నాగరాజుపల్లిలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

మంచి పుస్తకం జీవితాన్ని నేర్పుతుంది



అద్దంకిలో హాజరైన విద్యార్థులు



కారంచేడులో పోరాట యోధులకు నివాళులర్పిస్తున్న అతిథులు

కారంచేడు/చినగంజాం: చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోవాలని వీరేశలింగం పంతులు అన్న మాటలు ఎంతో స్ఫూర్తినిస్తాయని విశ్రాంత లెక్చరర్ జే బుచ్చయ్య అన్నారు. జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కారంచేడు గ్రంథాలయంలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కారంచేడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ నాగయ్య, హెచ్‌ఎం గుత్తా శ్రీనివాసరావు, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

చినగంజాం శాఖ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంగారి వెంకట రమణయ్య, పాతూరు నాగభూషణంలకు ఘనమైన నివాళులర్పించారు. అనంతరం చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీల్లో మొత్తం 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డీ రత్నకుమారి, జేవీవీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్ నరసింహారావు పాల్గొన్నారు.

చీరాల అర్బన్: గ్రంథాలయోద్యమ నాయకులైన అయ్యంకి వెంకటరమణయ్య గురించి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా రిటైర్డు ప్రిన్సిపాల్ ఎ.నాగవీరభద్రాచారి, లెక్చరరల్ గొట్టిపాటి లక్ష్మి, ఉపాధ్యాయురాలు రాణిలు వ్యవహరించారు.

అద్దంకి: గ్రంథాలయ ఉద్యమ సారథుల వల్లే నేటి గ్రంథాలయాలు మనకు ఏర్పాటు అయ్యాయని లైబ్రేయరిన్ సుగుణరావు అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు గ్రంథాలయ ఉద్యమ సారథుల కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంతమాగులూరులో గ్రంథపాలకుడు విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ఉద్యమ సారథుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి



మాట్లాడుతున్న శిక్షణ సమన్వయకర్త విజయనిర్మల

వేటపాలెం: వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం శిక్షణ సమన్వయకర్త ఎం విజయనిర్మల సూచించారు. మండల పరిధిలోని దేశాయిపేట ఆర్‌బీకేలో చీరాల సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు పంటల సాగుపై అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు లేక పోవడం వల్ల మినుము, జొన్న, సజ్జ పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ ఎంసీ ఓబయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేసిన వరిలో చీడపీడల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వరి పైరుపై వచ్చే అగ్గితెగులు, పాముపాద తెగులు నివారణ చర్యలు గురించి అవాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త ఎన్ సాంబశివరావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, చీరాల సహాయ వ్యవసాయ సంచాలకుడు బీ ఎఫ్రాయం, చీరాల, వేటపాలెం ఏఓలు ఐ సుమతి, ఐ కాశీవిశ్వనాథ్, రైతులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

వేటపాలెం: చీరాల నియోజవర్గ రెడ్డి సంక్షేమ సంఘం నూతన గౌరవ అధ్యక్షుడి రొండా పట్టాభి రామిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని రామన్నపేట పంచాయతీ శివారులోని కనక నాగవరమ్మ దేవస్థాన ప్రాంగణంలో నియోజవర్గ రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. ఈసమావేశంలో వేటపాలెం మండలం రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడిగా అక్కల పోలిరెడ్డి, రొండా పేరిరెడ్డి, కంచి సాంబిరెడ్డి, అక్కల నాగేశ్వరరెడ్డి, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, డాకా రమణారెడ్డి, అక్కల స్వామిరెడ్డి మరో కొంతమందిని ఎన్నుకున్నారు. చీరాల మండల రెడ్డి సంక్షేమ సంఘా సభ్యులుగా మారుబోయిన ప్రేమ్‌చంద్ రెడ్డి, బక్కా లింగారెడ్డి, మేడిబోయిన బలరామిరెడ్డి, కావూరి శ్రీనివాసరెడ్డి అక్కాల వెంకటరెడ్డి, మేడిబోయిన రత్నారెడ్డి, బక్కా బోసురెడ్డిలను ఎన్నుకున్నారు. చీరాల మున్సిపాలిటీ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులుగా అట్ల మాధవరెడ్డి, అట్ల ఏడుకొండల రెడ్డి, కోమట్ల శ్రీనివాసరెడ్డి, ఆసాది ప్రసాదరెడ్డిలను ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షుడు పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ అందరం ఐకమత్యంగా ఉండి అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి




ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎంపీడీవో

కారంచేడు: మండలంలో నిర్మాణంలో ఉన్న గృహాలను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో కారంచేడు మండల ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ల సమావేశంలో మాట్లాడారు. కారంచేడు మండలంలోని 14 గ్రామాల పరిధిలో మొత్తం 480 గృహాలు మంజూరయ్యాయన్నారు. వీటిలో 64 గృహాలు పూర్తికాగా మిగిలిన ఇళ్ల వివిధ దశల్లో ఉన్నాయని వర్క్‌ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు గ్రామాల్లో మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. మున్ముందు ఉన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, కారంచేడు వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఎస్‌డీ ఖాశీంసాహెబ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించాలి

పర్చూరు (చినగంజాం): నవంబరు 26న నిర్వహించే రాజ్యాంగ ఆమోద దినోత్సవం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించాలని దళిత సంఘాల నాయకులు కోరారు. గురువారం ఇందుకు సంబంధించి వినతి పత్రాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యశ్రీకి అందజేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వేడుకను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నలిగల కిషోర్, గేరా స్వరాజ్ కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో వాహనదారుల ఇక్కట్లు



భవాని సెంటర్‌లో నిలిచిన వాహనాలు

అద్దంకి రూరల్: మేరమెట్ల-నార్కెట్‌పల్లి నామ్‌రహదారిపై నున్న అద్దంకి పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగి వాహదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అద్దంకిలోని బస్టాండ్ సెంటర్ వద్ద, భవాని సెంటర్‌లో నాలుగు రోడ్లు కలిసే జంక్షన్ వద్ద ఎటువైపు నుంచి ఏ వాహనం వస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. నాలుగు వైపుల నుంచే వచ్చే వాహనాలను కంట్రోల్ చేసేందుకు ఉంటున్న ట్రాఫిక్ పోలీసులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వాహనాలు గంటలుగా నిలిచిపోతున్నాయి. ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసులను ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా సుబాబుల్ లోడింగ్

అద్దంకి రూరల్: మేరమెట్ల-నార్కెట్‌పల్లి నామ్ రహదారి పై నున్న అద్దంకి పట్టణంలో రోడ్డు పక్కనే లారీలు నిలిపి సుబాబుల్ కర్రలను లోడింగ్ చేయటం పరిపాటిగా మారింది. నిత్యం రద్దీగా ఉండే నామ్ రహదారిపై లోడింగ్‌చేస్తు వచ్చే పోయే వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. లోడు చేసిన లారీలను రహదారి పక్కన నిలిపి ఉండటంతో రాత్రి సమయాల్లో వెనుక నుంచే వాహనాలకు కనిపించడం లేదు. దీంతో పరస్పరం ఒకదానికొకటి ఢీకొని ప్రమాదాలు సంభవించాయి. ఇటువంటి తావివ్వకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



రహదారి పక్కన సుబాబుల్‌లో లోడు చేస్తున్న లారీలు

నేడు పర్చూరులో నాగులచవితి మహోత్సవం

పర్చూరు (చినగంజాం): పర్చూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో నాగుల చవితి పురస్కరించుకొని 48వ నాగుల చవితి పర్వదినం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి మువ్వల వెంకట రామ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇందులో భాగంగా 17వతేదీ శుక్రవారం ఉదయం 5 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, క్షీరాభిషేకం, అర్చన, పూలంగి సేవలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ నెల 20వ తేదీ సోమవారం ఆలయంలో 5వ కార్తీక దీపోత్సవం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. పర్చూరు బొమ్మల సెంటర్ నుంచి స్వామి వారి పుట్ట వరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.